

# కథానాయిక కన్పించలేదు

వై. రాంబాబు

శాయి

బస్సాగింది.

చుట్టూ జనం. లోపలినుంచి దిగే జనం. దిగే జనాన్ని ఎక్కించుకోడానికి బళ్ళ జనం బయటినుంచి గోల.

ఎఱ్ఱటి బూడిద గాలిలోకి యెగురుతోంది.

కడుపులో ఆకలి. కోపం. చిరాకు. ఆలోచనలు.

ఇంకా దిగనేలేదు

'అబ్బాయిగారో! రేవుకి బండేత్తాను.'

చేతిలో బరువుగా ఉన్న బేగ్ వాడి మొహాన్ని కొట్టాను.

'రండి బాబో! పెసల్‌గా యెల్లిపోదాం.'

బండివాడు పరుగందుకున్నాడు.

వెనక నేనూ!

'ఏవిమ్మంటావోయ్?'

'అయబాబో! మీకు తెల్దేంటి?'

'చెప్పు—సిగ్గుపడక—'

'నాఱ్ఱూపాలియ్యండి— పెసల్‌గా తోలేత్తాను.'

'నాలుగు రూపాయిలే!'

'పోనీ మూడున్నరిత్తారా?'

'మేడమీదున్నావేవిటోయ్!'

'మేడమీదుండేవోల్లు మీరు బాబో! ఎక్కండెక్కండి.'

'రూపాయిన్నర పుచ్చుకో.'

'నయం! పావలా యిత్తానన్నారు కాదు!'

'పద!—రెండురూపాయ లిస్తాను.'

'అన్నీ తెలుసున్నోల్లు — తవరే అలా బేరవాడితే ఎలాగ బాబో! ఎక్కండి మూడు రూపాయిలిద్దురుగాని...'

ఇంక లాభంలేదు. మరొక్కమాటంటే బేగ్ విసిరేస్తాడు.

బండి బయలుదేరింది.

ఆరేళ్ళ తర్వాత అమలాపురం కొత్తగా ఉంది. మనుష్యులు కొత్తగా ఉన్నారు. మాట కొత్తగా ఉంది.

బక్క గుఱ్ఱం.

బండివాడు బండబూతులు తిడుతున్నా గుఱ్ఱం గుడ్డినడక నడుస్తోంది.

ఆరేళ్ళ తర్వాత పరాయి రాష్ట్రం నించి యింటికొస్తున్న నాలో సవాలక్ష ఆలోచనలు సందడి చేస్తున్నాయి. ఆరేళ్ళ పర్యంతం స్వగ్రామం మీదా, స్వజనం మీదా కన్న కలలన్ని ఆలోచనల ద్వార బంధాల వెనక నిలబడి ఉక్కిరి బిక్కిరి చేస్తున్నాయి.

గతుకుల రోడ్డు.

బండిగూడు నా తలని బాధిస్తోంది.

ఆనంద గురించి ఆలోచన కూడా అదే మాదిరి.

అందమైన అమ్మాయి జీవితంలో ప్రవేశించనంతకాలం అది ప్రశాంత సరోవరం. వన్నెచిన్నెలున్న కన్నెపిల్ల బ్రతుకులో కాలు పెట్టిందో యిక బ్రతుకొక సమస్యల పుట్ట.

ఆనంద నాకు తెలిసినంతకాలం ఆనందంగా గడిచిపోయింది. ఆ పిల్ల నన్ను చూచి నవ్వితే మరుక్షణం నించి నేను నేను కాదు.

ఆనంద మా మేనమామ 'కూతురు కాదు. స్వప్నసుందరి కాదు. నేను ఐదో క్లాసులో ఉండగా పరిచయమైంది. హైస్కూలు విడిచేవరకూ నాతోబాటే బతికింది ఆ తరవాత నేను ఊరు విడిచి, నాడు విడిచి పరాయి రాష్ట్రానికు వెళ్ళిపోయాను.

ఆనంద పూర్తి పేరు ఆనందలక్ష్మి. ఆనంద అంటేనే నాకిష్టం. ఆమె కూనా!

'నువ్వు రేపు వెళ్ళిపోతావు. నువ్వు లేకుండా నాకేం తోచదు' అంది ఆనంద— ఆ సాయంకాలంపూట— దొడ్లో చిక్కుడు పాదు వెనుక.

నిజమేనేమో !

'మళ్లీ ఎప్పుడొస్తావ్?'

'అసలు ముందు వెళ్లనీ!' అన్నాను.

అంతవరకూ దాచుకున్న దుఃఖం వరద లాగ; పెనుతుఫానులాగ పెల్లుబికి ఆమె చెక్కిళ్లమీంచి ప్రవహించి పోతూంటే నాకు నోటమాట రాలేదు.

ఆనందకు నామీద ఇంత యిష్టమా!

ఆనందకు నేను లేకపోతే యింత కష్టమా!

ఆనందకు నా తోడిదే బ్రతుకని పిస్తోందా!

ఆమె కప్పుడు పద్నాలుగేళ్లు. నాకు పదహారు. ఆమె తండ్రి ఎలిమెంటరీ స్కూల్లో టీచరు. మా నాన్న బోలెడంత ఆస్తి సంపాదించిన మనిషి. ఆనందకు అక్క చెల్లెళ్లు లేరు. అన్నదమ్ములేర్లు. నాకూను. ఒక్కగా నొక్క కొడుకుని. కొంపకి కొంచెం దూరంగా ఉంటేనేగాని చదువబ్బదని కాబోలు మా అబ్బ మద రాసు చదువుకు నన్ను ఒప్పించాడు.

ప్రయాణం ఆ మరునాడే! అందికే ఆనందకంత బెంగ.

థర్డ్‌ఫామ్ చదువుతూండగా నాకు టైఫాయిడ్. బాగా గుర్తుంది. ఇరవై రోజులపాటు ఆనంద నా మంచం పక్కనే పడుంది.

నాకు జ్వరం తగ్గగానే ఆనంద మంచమెక్కింది. నాకు కళ్లల్లో నీళ్లు. నా బాధ చూచి, 'నీకు తగ్గిందిగా! నేను చచ్చిపోయినా ఫరవాలేదు' అంది ఆనంద.

పదిరోజుల్లోనే ఆనంద లేచి తిరిగింది.

ఆరేళ్లుగా ఆ ఆనంద సంగతి తెలీ లేదు. నేను మదరాసు వెళ్లాక నాలుగు ఉత్తరాలకు ఆనంద ఒక్కసారి రాసింది. ఆ ఉత్తరం నిండుకూ ఆనంద కన్నీళ్లే!

ఆ తరవాత ఎన్ని ఉత్తరాలకూ ఆనందనించి జవాబు లేదు.

మదరాసులో ఉన్న నాలుగేళ్లలోనూ ఒక్కసారీ నేను యింటికి రాలేదు. నాకే విటో ఆనంద మీద కోపం వొచ్చింది. ఉత్తరాలకు జవాబు రాయని పిల్లని చూడ కూడదనుకున్నాను.

మదరాసు నుంచి నా మకాం బొంబా యికి మారింది. అక్కడ మా మేనమామ ఏదో కంపెనీలో పెద్ద ఉద్యోగం చేస్తు న్నాడు. మేనమామకో పెద్దకూతురు కూడా ఉంది. నాకంటె నాలుగేళ్లు పెద్ద. గుణంలో నాకంటె చిన్నది కావాలనుకుంది.

బండి ఆగింది.

ఆలోచనల్లోంచి ఉలిక్కిపడి తలెత్తాను.

ఎదురుగా కల్లోలిత గోదావరీ తరంగాలు.

నా మనసులోనూ!

దిగండి బాబూ!'

దిగాను.

పడవవాడు బేగ్ అందుకున్నాడు.

పడవలో ఒక్కడిని.

పెద్దపెద్ద కెరటాలతో చుట్టూ గోదావరి.

ఆలోచనలు మనిషికి బాహ్య జ్ఞానాన్ని పోగొడతాయి.

మనసుకు గతమంటె యిష్టం.

మాటి మాటికి నెమరువేయడమే ఆలోచనలకి అభిరుచి.

ఆనంద గురించే అన్నీ ఆలోచనలు.

ఒకరోజు అమ్మ అంది — 'ఆనందా! మవ్వెప్పుడూ ఈ యింట్లో ఉండి పోకూడదా!'

ఆనంద ఆశగా చూసింది.

నా వంక ఆనందంగా చూసింది.

అప్పుడే ఆనంద విషయమై నేనేదో ఒక నిర్ణయం చేసుకుని ఉండవలసిందని పిస్తోంది.

ఆనంద నాదే అయితే—

ఆనందను నా కష్ట సుఖాల్లో భాగం పంచుకోవలసిందిగా నా జీవితంలోకి ఆహ్వానించి ఉంటే—

అప్పుడెంత బాగుణ్ను!

ఇప్పుడందుకని ఇంత విచారం!

గతం గుర్తొచ్చినపుడు మనిషి పశ్చాత్తాపం.

పోనీ— ఈ ఆరేళ్లలో ఎప్పుడో వో పారైనా ఆనంద కోసం నే వచ్చానా!!

ఆనంద మీద నాకిష్టం లేదా?


లేకపోవడమేమి!

మరెందుకు రాలేదు?

ఆనంద నా ఉత్తరాలకు జవాబెందుకు రాయకూడదు?

ఆనందకు పెళ్లయితే—

ఆమ్మో! ఆనందకు మరొకడితోనా పెళ్లా? ఇంకేమైనా ఉందా? నా గుండె గడ్డ కట్టుకు పోదూ! నా ఆశలన్నీ నిలువునా కాలిపోవూ! ఆనంద ఇంకొకడితో కాపురం చేయడమా! నా రక్తం



కళకళలాడదూ!

ఇంతవరకూ నే చేసినది తప్పని పశ్చాత్తాప పడుతున్న వేళ ఈ ఆలోచన మరి భరించలేకుండా ఉంది.

ఆనందకిప్పుడు ఇరవయ్యేళ్ళుంటాయి. ఇంతవరకూ పెళ్ళి చేయకుండా ఉంటారా!

ఇంత వయసొచ్చి పెళ్ళి చేయకపోతే లోకం బతకనిస్తుందా?

మనిషి ఆలోచనకు హద్దుండదు'.

మనిషి ఆలోచనకు ఏ దారుండదు.

ఆలోచనకు అడ్డుండదు.

కూతురు పెళ్ళి ఏదోలా చేయక తప్పని స్థితిలో ఏదో ఒక ముసలాడు ఆనందకు పెళ్ళికొడుకుగా దొరికితే—

ఆనంద అప్పుడెంత బాధపడి ఉంటుంది?

నాకోసం ఎంతగా తపించి పోయి ఉంటుంది!

పోనీ—ఒక ఉత్తరమ్మెక్కయినా రాయొచ్చుగా! ఆనంద నాకోసం విలవిల్లాడి పోతున్నదని తెలుసినప్పుడు నేను రెక్కలు కట్టుకు వాలక పోదునా!!

తరంగాలుగా తరంగాలుగా గోదావరి.

వలయాలు వలయాలుగా ఆలోచనలు.

ముసలి పెళ్ళికొడుకును తప్పించుకోవాలని ఆనంద ఎక్కడైనా పారిపోతే—

బతుకు మీద కోపం వొచ్చి—తన మీద తనకే కోపం వొచ్చి ఇంత విషం తాగితే—

నా ఆలోచనలు ఉరితాళ్ళుగా—

నా ఆలోచనలు ముళ్ళుగా—

నాలో ఎనలేని భయం.

ఆనంద కోసం తపన.

అవును వెంటనే చెప్పలేనంత ఆశ.

చలిలో మంచులో తడిసిపోతూ—

నిలబడ్డ మనిషికి ఉషోదయమవుతున్నప్పటికి ఆనందం.

ఆనంద పెళ్ళి చేసుకోదు.

ఆనంద పారిపోదు.

ఆనంద చచ్చిపోదు.

నా కోసమే—నా రాకకోసమే—నన్ను పెళ్ళి చేసుకోడం కోసమే ఎదురు చూస్తూంటుంది.

ఊగుతూ తూగుతూ పడవ ఒడ్డుకు చేరుకుంది.


ఆలోచిస్తూనే ఒడ్డుకు గెంతాను.

మళ్ళీ గుండె గుబగుబలాడింది... [illegible]




# కాల్గేట్ డెంటల్ క్రీమ్‌తో నోటి దుర్వాసనను ఆపండి... రోజంతా దంతక్షయాన్ని నివారించండి!

కాల్గేట్ 10 మందిలో 7 గురికి వెంటనే నోటి దుర్వాసనను నివారించినదని, భోజనము అయిన వెంటనే కాల్గేట్ పద్ధతిలో పళ్ళు తోముకొంటే ఎక్కువ దంత క్షయమును, ఎక్కువ మందికి అరికట్టినదని దంతశాస్త్ర చరిత్రలో పూర్వము ఎప్పుడూ ప్రకటింపబడనట్లు శాస్త్ర పరీక్షలు నిరూపించేయి. ఎందుకంటె: కాల్గేట్ డెంటల్ క్రీమ్‌తో ఒకసారి పళ్ళు తోముకొంటేనే 85% వరకు నోటి దుర్వాసన మరియు దంతక్షయమును కలిగించే సూక్ష్మ క్రిములు పోతాయి. కాల్గేట్‌కు మాత్రమే యీ ఋజువు ఉన్నది! ఎంత చక్కని పెప్పర్‌మెంట్ రుచి కూడ ఉంది—కాల్గేట్ డెంటల్ క్రీమ్‌తో రోజూ పళ్ళు తోముకొనుటకు పిల్లలు యిష్టపడతారు!




శుభ్రమైన, తాజా శ్వాసకు మరియు తెల్లగా మెరిసే పళ్ళకు... ఎక్కువమంది జనులు ప్రపంచములో ఏ యితర టూత్‌పేస్ట్‌కంటె కాల్గేట్‌నే కొంటారు!

DCG.4276

'ఏం అబ్బాయిగారో! ఇంకా పెళ్ళి చేసుకోరేంటి?' అని అడుగుతున్నాడు బండి ఆసామీ:

నా ఆలోచనలు నన్ను ఉక్కిరి బిక్కిరి చేసేస్తున్నాయి.

ఒకవేళ ఆనంద దేశం మీదికి పోయి పోతే ఎన్ని కష్టాలు పడుతూంటుందో! ఒంటరి ఆడది ఒకంతట సమాజంలో సరిగ్గా బతకలేదు. మిసమిసలాడే యవ్వనం మిరుమిట్లు గొల్పుతుంది.

ఆడదీ—ఆశా—

మనిషీ—నీడా!

అప్పుడు ఆమెమీద కోపం వొచ్చింది. ఆరేళ్ళ నాకెందుకుత్తరం రాయలేదు? రాయకూడదనే రాయలేదా? పెళ్ళి కట్టుకున్నవాడి కళ్ళల్లో కాంతి పుంజాలు చూసుకుంటూ, కన్న బిడ్డల చిరునవ్వుల్లో భవిష్యత్తు గురించి ఆశలు రాసులు పోసుకుంటూ బతుకున్నదేమో!!

అదే నిజమైతే నా సంగతేవిటి?

నేను నిజంగా ఆనందను ప్రేమించానా?

మరి—ఆమెను విడిచి ఆరేళ్ళ నేనెలా ఉండగలిగాను?

అప్పుడు నేనెందుకు బాధపడిపోలేదు?

'ఆనందా! నిన్ను విడిచి నే ఉండగలనా!' అని నా హృదయం ఎందుకు ఘోషించలేదు!!!

ఇంక ఆలోచిస్తే తల బద్దలై పోతుంది. ఇంక ఆలోచిస్తే నిజంగా నే పిచ్చెక్కుతుంది. అప్పుడు బయటికి చూశాను.

ఆరేళ్ళలో ఎంత మార్పు!!

చెట్టూ చేమా ఉండే స్థలంలో అందమైన యెత్తైన అధునాతన పద్ధతిలో యిళ్ళు— ఒంటినిండా బట్ట కప్పుకునే స్త్రీలంతా ఒళ్ళు కన్పించే సన్నటి బట్టల్తో ఎంతో నాగరికతని మోస్తున్నట్టు— పూరికొంపలు మరింత దిగజారి పోయి— చెరువునీళ్ళు పచ్చబారి — ఏవిటో చాలా విచిత్రంగా దృశ్యమానమైంది. ఇది వరకిట్లా మనుష్యుల మొహాలమీద వెలుగు కన్పించలేదు. ఒకరిద్దరు మధ్య దారిలో పలకరించారు. వాళ్ళ మొహాల్లో తెచ్చిపెట్టుకున్న నవ్వు.

# కథానాయిక ...

గమ్యం చేరువైంది. బండి దిగాను. గుమ్మంలో అడుగుపెట్టాను.

'అమ్మా!' అని పిలిచాను. వంటింట్లో ఉందేమో— 'ఎవరు?' అని ప్రశ్న. వెళ్ళాను. అమ్మ చాలా మారిపోయింది. ఆరేళ్ళల్లో అమ్మ అరవయ్యేళ్ళదై పోయింది. నన్ను చూస్తూనే అమ్మ ముఖంలో సంతోషం వికసించింది. ఏవిటలా చిక్కిపోయావంది. ఇన్నాళ్ళకి నే జ్ఞాపకం వొచ్చానా అంది. గబగబా వేణ్ణీళ్ళు తోడింది. స్నానంచేస్తే హాయిగా ఉంది. భోంచేస్తూండగా నాన్నగారొచ్చారు. ఆ సాయంకాలం వరకూ నిద్రే. ఆ తరవాత ఊళ్ళోకి బయలుదేరాను. ఆనంద గురించి ఎవరి నడగను!! ఆనంద గురించి ఎవరు చెబుతారు నాకు!! ఆ రాత్రి అమ్మ నడిగాను. భయపడుతూ అడిగాను. అమ్మ నన్ను నఖశిఖ పర్యంతం చూసింది. నీకు తెలీదా అన్నట్టు చూసింది. నేను అమాయకంగా నిలబడ్డాను. తప్పుచేసినట్టు నిలబడ్డాను. ఏం సమాధానం వొస్తుందో అన్న ఆత్రంతో నిలబడ్డాను.

ఆనంద వాళ్ళ నాన్నగారికి కాకినాడ ట్రాన్స్ఫరైందట. నేను వెళ్ళిన నాలుగైదు నెల్లకే ఆనంద వాళ్ళ నాన్నగారు కుటుంబంతోసహా వెళ్ళిపోయారట.

నా ఆత్రుత ఏమని చెప్పను!

అప్పుడు నామీద నాకు కోపం వొచ్చింది.

నా కోపం మీద కోపం వొచ్చింది.

మరునాడు కాకినాడలో ఎలిమెంటరీ స్కూళ్ళన్నీ వెదికాను. సుందరావు మేష్టారి గురించి ఆమాకే తెలియలేదు.

నిరాశ నన్ను నిలువునా ముంచెత్తింది.

ఆ రాత్రి పిచ్చెత్తినట్టు కాకినాడ రోడ్లన్నీ తిరిగాను. మునలి పెళ్ళికొడుకుల బారినబడి పారిపోయిన పడుచుకన్నెల దుఃఖవార్తలెన్నో జ్ఞాపకం వొచ్చాయి.

నన్ను నేను అసహ్యించుకునే ఆలోచనలవి.

ఏమనుకుని ఏం ప్రయోజనం?

తలవంచుకు వెళిపోతూంటే కలలో మాదిరి ఎవరో పిలిచారు. నన్ను కాదను కున్నాను. మళ్ళీ పిలుపు.

'ఒరే బాల!'

ఆగి చూచాను.

చంద్రశేఖరం.

ఆవేదనతో కాగిపోతున్న నాకు ఆప్త మిత్రుడు కనిపించగానే దుఃఖం ఆగలేదు.

నన్ను చూచి చంద్రశేఖరం ఆశ్చర్య పోయాడు.

'ఏవిట్రా! ఏవిటా వాలకం? గుర్రం ఎక్కావా?' అనడిగాడు.

సమాధానం చెప్పేస్థితి కాదునాది.

ఇద్దరం వాళ్ళింటివేపు నడుస్తున్నాం.

వెళుతూంటే మళ్ళీ ఆలోచన

చంద్రశేఖరం ఇంటికి వెడతాను వెళ్ళగానే మనవాడు తలుపు తట్టుతాడు. అతనిభార్య తలుపు తీస్తుంది. నన్నుచూచి నివ్వెరబోతుంది. నేను రాయినై నిలబడి పోతాను 'ఈవిడేరా మా ఆవిడ' అంటూ చంద్రశేఖరం పరిచయం చేస్తాడు నేను మర్యాదకు నమస్కారం చేస్తాను. ఆనంద కూడా నాకు నమస్కరిస్తుంది. నా గుండెల్లో అగ్నిపర్వతం పేలుతుంది.

వాళ్ళింటి కొచ్చేశాం.

చంద్రశేఖరం తాళం తీశాడు.

'ఇంట్లో ఎవరూ లేరేవిట్రా?' అనడిగాను.

'మా ఆవిడ నిన్ననే పుట్టింటికి వెళ్ళింది' అని సమాధానం చెబుతాడని ఆశించాను. కాని వాడు నవ్వాడు.

'అమ్మ నిన్ననే చెల్లాయి వాళ్ళింటికి వెళ్ళింది. ఇంట్లో ఒక్కణ్ణీ' అన్నాడు.

'ఇంకా పెళ్ళి చేసుకోలేదురా!'.

'పెళ్ళా—' అనేసి నవ్వాడు వాడు. వాడినవ్వు చాలా విషాదంగా ఉన్నట్టుగా ఉంది. ఆ నవ్వు మళ్ళీ నాలో ఎన్నో ఆలోచనల్ని పుట్టించింది.

అతగాడు నా మాదిరిగా ఒకానొక వయ్యారికోసం తపించి పోతున్నాడేమో! కాక, అతను వలచినకాంత మరొకరిపై కన్ను వేసిందేమో!

కడలికి చెలియలికట్ట ఉంది.

ఆలోచనకు ఆనకట్ట లేదు.

మెత్తని పరుపు మీదైనా కొత్త ప్రదేశంలో కనురెప్పలు కలుసుకోవు.

'నీకు సుందరావుగారని ఎవరైనా

మాష్టారు తెలుసా ?' అనడిగాను.

'సుందరావు గారా? మేష్టారా? నాకు తెలుసునా అని అడుగుతున్నావా? తెలియక పోవడమేం! రెండేళ్ళ క్రితం వరకూ మా యింట్లోనే అద్దెకుండే వారు.'

ఇది నిజమేనా అనిపించింది.

'నీకెలా తెల్సు?' అని అడగలేదు చంద్రశేఖరం.

'అంతకు ముందు సుందరావుగారు మీ యింటి పక్కనే ఉండేవారని నాకు తెలుసు. ఆనందలక్ష్మి ఎప్పుడూ నీ సంగతే చెబుతూ ఉండేది.'

నా మనసొక్కసారి సముద్రం మాదిరి ఉప్పొంగి పోయింది. ఆ తన్మయత్వంలో అలాగే పడుకున్నాను.

కాకినాడలో మా దూరపు బంధు వొకాయన అప్పట్లో ఉద్యోగం చేస్తూండే వాడు వాళ్ళింటికి వొచ్చినపుడు చంద్రశేఖరం పరిచయమై ఆప్తమిత్రుడై పోయాడు.

ఆ ఆప్తమిత్రుడికి ఆనందతో సన్నిహిత పరిచయం ఉందని తెలియగానే నాకు ఈర్ష్య కలిగింది.

చంద్రశేఖరం పెళ్లెందుకు చేసుకోలేదు?

ఆనంద నన్ను ప్రేమించలేదు కదా!

ఆనంద అతన్ని తిరస్కరించ లేదు కదా!

'ఇప్పుడు సుందరావు మేష్టారు ఎక్కడున్నారో తెల్సా?' అనడిగాను.

సమాధానం లేదు.

అప్పటికే అతను నిద్రలో మునిగి పోయాడు.

ఆలోచనల మధ్య సుషుప్తిలోకి ఎప్పుడు జారిపోయానో తెలియదు. మెలకువ వచ్చే సరికి బోలెడంత వెలుగు.

కన్ను విప్పితే చంద్రశేఖరం ఎక్కడికో బయలుదేరడానికి రెడీగా ఉన్నాడు.

'తమరేదో దూరప్రయాణం మీద...'

'ఆ నామొహం! వో గంటలో వచ్చేస్తా గాని కాఫీ రెడీగా ఉంది ఫ్లాస్కులో' అంటూ చెప్పులు తొడుక్కుని వెళ్ళిపోయాడు.

లేచి ముఖం కడుక్కున్నాను. వేడికాఫీ వేడి ఆలోచనలని పుట్టిస్తోంది. చంద్రశేఖరం డైరీ దొరికితే బావుణ్ను! నాలోపలి మనిషి ఎంత దుర్మార్గుడో నాకే అంతు పట్టడంలేదు.

దొడ్లో పూలమొక్కలు అందంగా వేశారు. పూలు అమాయకంగా నవ్వుతున్నాయి.

ఎంత వెదికినా డైరీ దొరకలేదు.

ఒక మంచి స్నేహితుడు యింట్లోని లేనిట్లా రహస్యశోధనం చేయడం నాకేం బావుండలేదు.

గంట గడిచింది.

రెండో గంట కూడా!

చంద్రశేఖరం రాలేదు.

కడుపులో బ్రహ్మాండమైన ఆకలి.

ఒక్కగంటలో వొస్తానని వెళ్ళిన వాడు ఎంతకూ రాడేమిటి?

ఆనందగురించి అడుగుతానని కాబోలు తన్ను యింట్లో పెట్టి దాటేశాడు.

ఇలా ఆలోచనల్తో ఉండగా చంద్రశేఖరం వొచ్చాడు. ఇద్దరం హోటల్‌కి బయలుదేరాం.

దారిలో అడిగాను—

'సుందరావుగారు ఇప్పుడెక్కడున్నారు?' అని?

'ఆయనలేరు' అన్నాడు చంద్రశేఖరం.

'అంటే?'

'ఆయనపోయి ఏడాది దాటింది'

ఇద్దరం భోజనాని క్కూచున్నాం. నేనింక నాప్రశ్నని దాచుకోలేను.

'ఆనంద ఏమైంది?' అనడిగేశాను.

చంద్రశేఖరం ఏం సమాధానం చెప్పలేదు.

భోజనం ముగించుకుని, కిళ్ళీ బిగించి, యింటికి బయలుదేరాం.

'నాప్రశ్న అలాగే ఉంది' అన్నాను.

'నువ్విన్నాళ్లూ ఆనందకు కనీసం ఉత్తరాలైనా రాయకపోడానికి కారణం ఏవిటి?' అనడిగాడు.


నేనేం సమాధానం చెప్పను!!

ఏ సమాధానంవల్ల నా హృదయాన్ని అతను చదవగలడు?

ఆ ఉదయం చంద్రశేఖరం ఎక్కడికి వెళ్ళొచ్చాడో నా మెదడులో సొదామసిలా కదలాడింది.

'నువ్వు ఉదయం ఆనంద దగ్గరకు వెళ్ళావు కదా!' అని సూటిగా అడిగాను.


చంద్రశేఖరం నా వొంక జాలిగా



పోశారు.

# కథానాయిక ...

'బాలరాజా! నిన్ను చూస్తే జాలేస్తోంది తక్కువ. ఇన్నాళ్లూ ఆనందను నువ్వెందిరా! నీకు ఆలోచన లెక్కువ. ఆచరణ దుకు నిర్లక్ష్యం చేశావో నాకర్థం కావడం లేదు. ఆనంద నీ ఉత్తరం కోసం నీ రాక కోసం తపించిపోయింది. తండ్రి ఏవో సంబంధాలు తెచ్చినప్పుడల్లా కుంటిసాకు చెప్పి తప్పించుకునేది. తండ్రిపోయాక సంసారం గడవటం కష్టమై ఉద్యోగం చేస్తూ తల్లిని పోషిస్తోంది. నీ కోసం ఇన్నాళ్లూ ఎదురుచూసిన ఆనంద నువ్వొచ్చావని తెలిసీ, నిన్ను చూడడానికి ఎందుకు రానందో నాకు తెలీడం లేదు.'





పనామా బ్లేడ్లు క్షౌరము ఆనందదాయకం చేయును. వానితో
చేసికొన్న క్షౌరములు మరువరానివి. అవి మీకు
ఉత్సాహకరమైన చక్కని క్షౌరముల నిచ్చును.


నేను నిర్విణ్ణుడనయ్యాను.

నేను విసిరివరాయి నన్నే గాయపరిచింది.

నా ఆలోచన నా కంఠాన్నే బిగించింది.

బాధ నన్ను నిలువునా దహించడం ప్రారంభించింది.

'చంద్రా! నువ్వు తప్పు చేశావు ఆనంద కోసం నేను స్వయంగా వెళ్లాను. ఆనందను తీసుకురావడానికి నువ్వెందుకు వెళ్లావురా! ఇన్నాళ్లుగా వేలకాని తరంలో నేను మగ్గిపోయినమాట నిజమే కాని — ఇకపై ఆనందను విడిచి మాత్రం ఉండలేను. నన్ను చూడడానికి ఆనంద రాకపోడంలో అర్థం ఉంది, నా కోసం నువ్వు శ్రమపడి వెళ్లావు. మాట మాత్రం చెప్పి ఉంటే ఆనంద దగ్గరికి నేను వచ్చేవాణ్ణి. ఆనంద దుఃఖంలో వేగిన మనిషి. నా రాక కోసం తపించిన మనిషి. ఆప్యాయంగా ఒక్క సానుభూతి వచనం పలికినా, ఆనంద అంత విచారాన్ని మరిచి పోగలదు. నాకు నేనై దయలు దేరాను. అంతేగాని ఆమెను నా దగ్గరికి తీసుకురావడానికి నువ్వు వెళ్లడంలో ఏమైనా అర్థం ఉందా?'

నాతీరు చూచి చంద్రశేఖరం మరేమీ మాట్లాడ్లేదు.

ఇంటికి చేరుకునే సరికి గుమ్మానికి తాళం లేదు.

వేగంగా అడుగులు వేశాను.

'ఆనందా!' అంటూ ఆమెను చుట్టేశాను. ●